# ఉచ్చు



సాయంత్రమయింది. మల్లేశు కౌంటర్లోనుంచే షాపంతా ఓసారి పరిశీలనగా చూసాడు.

కామధేను కూల్‌డ్రింక్సు షాపు రంగురంగుల విద్యుత్తు పువ్వుల నలంకరించుకుని శోభాయమానంగా వుంది. అనాసలు, బత్తాయిలు, మామిడి పళ్ళు, నిమ్మకాయలు కనువిందుగా వున్నాయి.

కూల్ డ్రింక్సు సీసాలతో నిండిన కెటిల్స్ వరుసలుగా పేర్చి వున్నాయి. మరికొన్ని కూల్ డ్రింకులు సోడా సీసాల్ని కడుపులో పెట్టుకుని చల్లబరుస్తూ వుంది ఓ మూల కూలింగు బాక్సు.

కూల్ డ్రింకుల షాపుతోపాటు ఘజనీ దండయాత్రలు చేసి చేసి విసిగి చివరికి వ్యాపారాన్ని ఎంచుకున్నాడతను. మెళకువలన్నీ నేర్చుకున్నాడు.

ఉన్నది వూరి బయటే అయినా కూల్ డ్రింక్సుకూ, బీడీ సిగరెట్లకూ మంచి గిరాకీ వుంది. కనక మూడు పువ్వులూ, ఆరు కాయలుగా నడుస్తోంది మల్లేశునికి.

రద్దీ పెరగడంతో గిరిజని కౌంటర్లో వుండమని తమా షాపులో నుండి బయటికి చూసాడు. మల్లేశం ముఖం చేజారి కిందపడ్డ సోడా సీసాలా అయిపోయింది. అప్పటి వరకూ వున్న సంతోషం, ఉత్సాహం ఒక్కసారిగా మటుమాయమయ్యాయి.

తనతోపాటు ఇరవై మందిని తెచ్చి షాపులోని సీట్లన్నీ భర్తీచేశాడు రసూల్.

మల్లేశంతో చెప్పకుండానే భార్య షాపు నుంచి వెళ్ళిపోయింది.

''మల్లేశం'' అని పిలిచి ''నీకేం కావాలి, నీకేం కావాలి గోల్డు స్పాటా, థమ్సప్పా'' బంధు వర్గాన్ని ప్రశ్నిస్తున్నాడు రసూల్.

''అయ్యా!'' అంటూ దగ్గరికొచ్చి నిలుచున్నాడు మల్లేశం.

''ఎవరికేం కావాలో యిచ్చేసెయి'' ఆర్డరిచ్చి, గొంతు తగ్గించి, ''మల్లేశం, ఈ రోజింట్లో చిన్న ఫంక్షనుంది. సర్దుకుపో ఈ పూట'' వినబడీ వినబడకుండా గొణిగాడు రసూల్. ఆ భాష మల్లేశానికొక్కడికే అర్థమయింది. తప్పదన్నట్టు మారు మాట్లాడకుండా అందరికీ కూల్ డ్రింక్సు అందించాడు.

ఒకో బాటిల్ ఓపెన్ చేస్తున్నప్పుడల్లా, సీసాల్లో నుండి పొగలు గక్కుతున్న గ్యాస్‌లా, ఏదో తెలియని బాధతో కూడిన ఆవేశం మల్లేశంలో కదం తొక్కుతూ వున్నా, తనలో తాను అణచుకుంటున్నాడు.

రసూలంటే ఎందుకంత భయం? అడిగిందల్లా అందివ్వటం దేనికి?

** ** **

ఒక రోజు సాయంత్రం ఎప్పటిలా షాపులో కూచుని వ్యాపారం చూసుకుంటున్నాడు మల్లేశం.

''మల్లేశమంటే నువ్వేనా?'' అనుకోకుండా ప్రత్యక్షమైన రెండు ఎర్ర టోపీలకు సమాధానంగా–

''నేనేసార్'' కూచున్న వాడల్లా లేస్తూ తడబడుతూ జవాబిచ్చాడు.

''ఈ షాపు, బీడీ బంకూ నీవేనా?''

తల వూపాడేగాని మతిపోయినట్టయింది మల్లేశానికి. పోలీసు లెందుకొచ్చినట్టు, ఇలా ఎందుకు ప్రశ్నిస్తున్నట్టు? తనకు తానే ప్రశ్నించుకున్నాడు. అయోమయంగా వుంది మల్లేశం పరిస్థితి.

''కూర్చోండి సార్'' గొంతులో వినయం, భయం.

''నీ మర్యాద కోసం రాలేదుగానీ, నడునడు స్టేషన్‌కి. యస్సైగారు రమ్మంటున్నారు'' గర్జించాడు ఓ కానిస్టేబులు.

''ఎందుకని సార్?'' దీనంగా వుంది మల్లేశం గొంతు.

''ఎందుకో అయ్యగారు చెబుతారు. నడు ముందు. లేటు జేస్తే మా తాట వొలుస్తాడు. ఆయన ముందే యమా స్ట్రిక్టు. తొందరగా నడు'' లాఠీ అదిలిస్తూ గదమాయించాడు మరో కానిస్టేబులు.

మల్లేశానికి వాళ్ళనంతకంటే ఎదిరించి అడిగే ధైర్యంగానీ, సమయంకానీ లేకపోయింది. ఏదీ తేల్చుకోలేని పరిస్థితిలో స్టేషన్ వేపు నడిచాడు.

** ** **

''నీదేనా మల్లేశమంటే?'' నమిలేసేలా చూస్తూ క్రూరంగా అడిగాడు యస్సై రఘువీర్.

''యస్ సార్'' అన్నారా ఇద్దరు కానిస్టేబుల్సు ఏక కంఠంగా.

''బట్టలిప్పి సెల్లులో తొయ్యండి నా కొడుకుని'' యస్సై ఆర్డరు.

''సార్...''

''ఊ...'' గట్టిగా వుంది యస్సైగారి కంఠం.

''నేనే తప్పూ చేయలేదు'' జీరబోయిన కంఠంతో అన్నాడు మల్లేశం వేడుకోంది దేవుడైనా మొరవినడని.

''ఏ తప్పూ చెయ్యలేదా?'' ఒక్కసారి వురిమి ''ఫోర్ట్వెంటీ...'' అరిచాడు యస్సై.

''యస్ సార్''


''ఆనా కొడక్కి కాయితం చూపించు'' అందించాడు.

ఫోర్ట్వెంటీ ఆ కాగితాన్ని మల్లేశానికందించాడు. చదువుతుంటే మతిపోయినట్టయింది మల్లేశానికి. 'ఇదెవరి పని యుంటుందబ్బా?' ఒక నిమిషం

## 'పొట్టి మనిషి' గట్టితనం

శాస్త్రిగారు హోమ్ మినిస్టర్‌గా వున్న కాలంలో అతని బంధువుల అబ్బాయి మిలటరీ రిక్రూట్‌మెంట్‌లో ఫెయిలయ్యాడు. దానికి ఆ కుర్రాడి తండ్రి శాస్త్రితో ''మీరు హోమ్ మినిస్టరుగా వుండి కూడా మా అబ్బాయిని ఒక సామాన్యమైన జాబ్‌కి సెలెక్ట్ చేయలేకపోయారు'' అని నిష్టూరమాడాడు. ''ఎత్తు సరిపోలేదు నన్నేం చేయమంటారు'' అన్నారు శాస్త్రి నవ్వుతూ. ''ఒహో! ఇంత పొట్టిగా వున్న మీరు హోం మినిస్టర్‌గా వుండగా, మావాడు కాస్త పొట్టిగా వుంటే ఏం పోయింది'' అంటూ వేళాకోళమాడాడు అబ్బాయి తండ్రి. ''మీకు చేతనయితే మీ పొట్టి అబ్బాయిని కూడా హోమ్ మినిస్టర్‌ని చేయించండి ఎవరు వద్దన్నారు?'' అంటూ చతురంగా చురక వేశాడు.

— చొప్పదండి సుధాకర్, నిజామాబాద్




## సల్మా బిల్లు

సల్మా ఆగ్ పేరు వింటూనే టెలిఫోన్ డిపార్ట్‌మెంట్‌వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బిల్లు చెల్లించకుండానే సల్మా పలాయనం చిత్తగించిందని వారు తెలిపారు.

వార్సవాలో సల్మాఆగ్ ఓ భవనాన్ని అద్దెకు తీసుకొని వుండేది. లక్ష రూపాయలపైనే బిల్లు అయింది. ఓ రోజు చెప్పాపెట్టకుండా భవనం ఖాళీ చేయడంతో అధికారులు లబోదిబోమంటున్నారు. — ఎన్.

ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక 18-5-90




తానెక్కడున్నదీ మరచిపోయి తన ముఖానికా ప్రశ్న గుర్తు తగిలించుకున్నాడు ఈ లోకంలో కొస్తూ-

"సార్ నాకేమీ తెలీదు. ఎవరో గిట్టనోళ్ళు రాసుంటారు" అన్నాడు చేతులు కట్టుకొని వినమ్రతగా.

"అది నిజం కాదంటావా! యూ రాస్కెల్" అంటూ కళ్ళెర్రజేసి చూస్తూ అరిచాడు యస్సై.

"నిజం సార్. నాకేపాపం తెలీదు" వణికిపోతున్నాడు మల్లేశం.

"స్టేషన్‌కు తెచ్చే ప్రతి వెధవనా కొడుకూ ఇదే కూత కూస్తారు. కానిస్టేబుల్స్ వీడ్ని తీసుకెళ్ళి ఒప్పించండి" ఇంటరాగేషన్ లేంది ఇంటి దొంగయినా తప్పొప్పుకోడనేదే యస్సై రఘువీర్ అనుభవం.

"యస్ సార్" అంటూ ఇద్దరు పోలీసులు బట్టలు విప్పించి సెల్లులోకి తీసుకెళ్ళారు.

సావుగంట తర్వాత ఈడ్చుకొచ్చారు. మల్లేశం ఒళ్ళు వాచిపోయి వుంది.

"సార్ ఒప్పుకోవటం లేదు."

"ఏమిటీ వాడు తప్పొప్పుకోలేదా? ఈ మట్కా రాయలేదంటాడా? తీసుకెళ్ళి నిజం ఒప్పుకునేదాకా మీ పని మీరు చెయ్యండి" చండ శాసనుడిలా ఆజ్ఞాపించాడు యస్సై రఘువీర్.

"సార్ నాకేపాపం తెలీదు. నన్నొది లెయ్యండి. ఎవరో గిట్టనోళ్ళు..." హీన స్వరంతో పూర్తిచెయ్యలేక రెండు చేతులు జోడించాడు సగప్రాణంతో మల్లేశం.

"ఊ... సెల్లులోకి తొయ్యండి" మళ్ళీ యస్సై అరుపు.

మల్లేశాన్ని లోనికి తీసుకెళుతున్నారు కానిస్టేబుల్స్.

"సార్ సార్" అన్న పిలుపుతో వెను దిరిగి చూసాడు యస్సైగారు.

ఆ పిలుపు వినగానే ఆ మనిషిని చూడగానే మల్లేశానికి పోయిన సగ ప్రాణం తిరిగొచ్చినట్టయింది. ముఖంలో ఆశ, ఆనందం కనిపించాయి.

"ఏమిటి రసూల్" అడిగాడు యస్సై.

"సార్ వాడలాంటి వాడు కాదు."

"నీకెలా తెలుసు?"

"వాడి షాపు దగ్గరలోనే వుంది సార్ మా ఇల్లు. వాడ్ని గురించి నాకు బాగా తెలుసు. ఎవరో గిట్టనోళ్ళు ఆ పని చేసుంటారు" మల్లేశానికి వత్తాసు పలికాడు రైటర్ రసూల్.

మల్లేశాన్ని వదిలేయమన్నాడు యస్సై.

మల్లేశం రైటర్ రసూల్‌ను దేవుడే పంపించాడనుకున్నాడు. తనను కాపాడిన రసూల్‌కు ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో, ఎలా ఋణం తీర్చుకోవాలో తెలియక తికమకపడుతూ ఇంటిదారి పట్టాడు. వెల కట్టుకోలేకపోయాడు.

** ** **

మొదటిసారి రసూల్ ఫ్యామిలీతో షాపు కొచ్చాడు. మల్లేశం కూల్ డ్రింక్సు ఇచ్చాడు. డబ్బులివ్వబోతుంటే వద్దన్నాడు కృతజ్ఞతా భావనతో. అది ఈ మెత్తని గూండాయిజానికి మొదలు.

డ్యూటీ లేనప్పుడు రోజుకొక్కసారైనా పిల్లలతోసహా వచ్చి కూల్ డ్రింకులూ, సిగరెట్ ప్యాకెట్లు ప్రతిఫలంగా పొందసాగాడు. అప్పుడప్పుడు నగదు అరువు కింద తీసుకోవడం మొదలుపెట్టాడు. ఎప్పుడు తీరుస్తారని అడిగే ధైర్యం మల్లేశుకి లేదని అతనికి బాగా తెలుసు.

ఇది కాక రసూల్ బుద్ధి మల్లేశం కడుపు రగిలిపోయేందుకు కారణమైంది. రసూల్ ఆడవాళ్ళవేపు అదోలా చూపులతోనే మింగేస్తుందేమోనన్నట్టు చూస్తాడు. అందుకే రసూల్ షాపుకు రాగానే భార్యను ఇంటికి పంపించేస్తాడు మల్లేశం 'పోలీసు బుద్ధి పోనిచ్చాడు కాదు' అని గొణుక్కుంటూ.

పేరుకు తగ్గట్టు అతని షాపు రసూల్ కామధేనువయింది.

దసరా మామూళ్ళకొచ్చిన కానిస్టేబులు ద్వారా ఆ పిటిషన్ రసూలే రాయించాడని తెలుసుకుని విశ్వేష్టుడయ్యాడు మల్లేశం. అప్పట్నుంచి రసూలంటే కోపం, ద్వేషం లోలోనే రగిలిపోతున్నాయి. బిల్లు వసూలు చేసుకోవాలని అనుకున్నా ధైర్యం చాలదు.

గతమంతా గుర్తొచ్చి మల్లేశంలో ఆవేశం హెచ్చిపోయింది. 'ఈ రోజేమయినా సరే ధైర్యంగా బిల్లు వసూలు చేసుకోవాలి. ఇరవై రెండు మూళ్ళు అరవై ఆరు. రెడ్ విల్స్ ఒకటి ఏడు. మొత్తం డెబ్బై మూడు రూపాయిలు. అబ్బా ఎంత బాకీ! బిల్లు తప్పకుండా వసూలు చేసుకోవాలి. ధైర్యాన్ని కూడ గట్టుకుంటున్నాడు మల్లేశం.

"వెళ్దామా" అంటూ బంధువర్గంతో లేచాడు రసూల్ బిల్లు ఇవ్వకుండానే, షరా మామూలే అన్నట్టు.

మల్లేశమింక నిలువలేకపోయాడు. నిప్పులపైన నిలుచున్నట్లనిపించింది. "సార్..." అన్నాడు ముందుకడుగేసి.

"ఏంటి మల్లేశం?" తిరిగి చూస్తూ అడిగాడు రసూల్ చిరునవ్వు పెదాలపైన దొర్లిస్తూనే తీక్షణంగా చూస్తూ.

మల్లేశంలో ఆవేశం చల్లబడిపోయింది. ఆ చూపులూ, ఆ చిరునవ్వూ విష నాగుల్లా తన్ను కాటెయ్యడానికి గాలిలో తేలి వస్తున్నట్టనిపించింది. గుండె వేగం పెరిగింది. బిల్లడిగితే మళ్ళీ ఏం కొత్త పిటిషన్ తగిలిస్తాడో ఏమో? వణుకు పుట్టుకొచ్చింది మల్లేశానికి. మళ్ళీ పోలీసులూ-బట్టలిప్పడం-వాళ్ళునాచేలా...

టేబుల్ పైనున్న సిగరెట్ ప్యాక్ తీసి-

"సార్ మర్చిపోయారు" అందివ్వబోయాడు వణుకుతున్న చేత్తో.

"అవును. మరిచేపోయాను. అది ఖాళీది. ఓ ప్యాక్ రెడ్ విల్సియ్యి" అన్నాడు రసూల్ చిరునవ్వుతో జేబును చేత్తో తడుముకుంటూ.

నిండు సిగరెట్ ప్యాకొకటి అచేతనంగా అందించాడు మల్లేశం.

●

## సమస్యాపూరణం

4-5-90 సంచికలోని సమస్యకు అత్యుత్తమ మైనవిగా ఎంచిన రెండు పూరణలను ఇక్కడ ప్రచురిస్తున్నాము. విజేతలు ఇరువురికి చెరి పాతిక రూపాయల నగదు బహుమతి పంపే ఏర్పాటు చేస్తున్నాము.

— ఎడిటర్

సమస్య

**వాకౌట్**

* ఆటల్లో మనవాళ్ళంతా డకౌట్.
అందుకు తిట్టుకుంటూ అభిమానులంతా వాకౌట్!

— ఎస్.జ్ఞానేశ్వరి, ఖమ్మం

* చీర మోజులు తీర్చకపోతే
ఆమెగారు వాకౌట్!
అవి తీర్చిన మరుక్షణం నాపని
వాకౌట్!!

— కె.ఎన్నార్‌నమ్మి, పెనుగొండ

ఈ వారం సమస్య

**గరం గరం**

గడువు తేదీ: మే 19

## కబీర్ రాజకీయాలు

రాజకీయాల పట్ల తనకేమాత్రం ఆసక్తిలేదని, కళాకారునిగానే వుంటాను కాని రాజకీయాల్లో చేరనని కబీర్ బేడీ ప్రకటించాడు. బేడీ విదేశాల్లో వుండగా 'సిఖ్ హిందూ రిలీఫ్ ఎక్స్ఛేంజ్' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశాడు. వేర్పాటువాదానికి బలైన కుటుంబాలవారిని ఆదుకోవడానికే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశానని ప్రకటించాడు బేడీ.

— ఎస్.